

మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 2, ఏప్రిల్ 2025

4 పేజీలు

చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతిటౌన్, ఏప్రిల్ 1,మనం న్యూస్: మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి చెరువుల సుందరీకరణ పనులు పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కగా సరిచూసుకొని సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు సరదాగ కాసేపు గడిపేందుకు చెరువు దగ్గర కి వస్తారని వారికి ఆహ్లాదపరిచేలా అవసరమైన వసతులు , చెరువులు వద్ద కట్ట విస్తరణ గ్రీనరీ, లైటింగ్, బెంచీలు పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పునరుద్దించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, కాళహస్తి రెవెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏ డి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, తుడ ఎస్ ఈ కృష్ణారెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



హనుమంత వాహనంపై పట్టాభి రాముడు

తిరుపతి(టీటీడి), ఏప్రిల్ 1,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వ్యాయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను నిరియ తిరువడిగా కీర్తిస్తారు.అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండండి.

వాల్మీకిపురం, ఏప్రిల్ 1, మనం న్యూస్: వడదెబ్బ కు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి.వాయల్పాడు 1/4/25 వడదెబ్బ కు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం చింతపర్తి పి. హెచ్. సి. పరిధిలోని కొత్త మంచూరు గ్రామం లో డాక్టర్ జులేఖ బేగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు ఎండ దెబ్బ పై మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. దీనివల్ల మెదడు లోని ఉష్ణోగ్రత నియంత్రణ చేసే కేంద్రం దెబ్బతిని వడదెబ్బ కు గురికావడం జరుగుతుంది. ఇది ప్రమాధకరం మరియు ప్రాణాంతకం. వడదెబ్బ లక్షణాలు తీవ్రమైన జ్వరం, తలనొప్పి, మానసిక ఒత్తిడి పెరగడం, నీరసము, కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు, శ్వాస తీసుకోవడం కష్టం, శరీరం పై ఎర్రని పొక్కులు రావడం, ఆపస్మరక స్థితి వంటివి.చేయకూడని పనులు –ఉదయం 11గం నుండి సాయంత్రం 4గం వరకూ ఎండ లో తిరగడం చేయరాదు. మత్తు పానీయాలు తీసుకోరాదు. రోడ్డు మీద అమ్మే కలుషిత ఆహారం, రంగు పానీయాలు తీసుకోరాదు. కూలి పనులు చేయు వారు ఎక్కువగా సమయం ఎండలో పని చేయరాదు.చేయవలసినవి –మంచి నీరు, పళ్ళ రసాలు, ద్రవపధార్థలు ఎక్కువగా తీసుకోవాలి. అత్యవసరం ఐతే తప్ప బయటకు వెళ్ళరాదు ఒకవేళ వెళ్ళవలసి వస్తే గొడుగు

తీసుకెళ్ళాలి. ఖద్దరు బట్టలు ధరించాలి. రోజుకు కనీసం 15గ్లాసులు నీరు త్రాగాలి. రోజుకు రెండు పూటలా స్నానం చేయాలి. పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి. భోజనం మితంగా చేస్తూ తాజా ఆహారం, కాయగూరలు తినాలి. వేడి గాలులు తగలకుండా ఇంట్లోని కిటికీలు, తలుపులు కు తెరలు ఏర్పాటు చేసుకోవాలి. ఓ. ఆర్. ఎస్. ద్రావణం పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలి.

అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్. ఎల్. హెచ్. పి. వనిత, ఆశాకార్యకర్తలు రేవతి, హైమావతి పాల్గొన్నారు.

టీబీ ఆంటీజెన్ పరీక్షలు

చౌడేపల్లి ఏప్రిల్ ఒకటి మనం న్యూస్:స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ పరీక్షలు నిర్వహించారు నవంబర్ 2024 నుండి నమోదైన టి బి కేసుల కాంటాక్ట్స్ఇంట్లో పనిచోట వ్యక్తులకు ఉచితంగా పరీక్షలు చేశారు జబ్బు లక్షణాలు రాక ముందే గళ్ళ పరీక్షలో ఎక్స్ రే లో తెలియక ముందే టి బి పరీక్షలో తెలిస్తుందని వారికి టి బి మందులు ఇవ్వబడునని వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారుబి సి జి వాక్సిన్ తో ప్రమేయం లేకుండా రిపోర్ట్ వస్తుందన్నారు అన్ని సచివాలయంలో ఈ కార్యక్రమం ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోగలరన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో టి బి సూపర్ వైసర్ సిద్ధార్థల్యాబ్ టెక్నీషియన్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రూ .60 వేల

పింఛన్ సొమ్ముతో వెటర్నరీ అసిస్టెంట్ పరార్

సత్యవేడు, ఏప్రిల్ 01,మనం న్యూస్. మండలం లోని కాలమనాయుడుపేట గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ గా పని చేస్తున్న సాహిదుల్ల పింఛన్ సొమ్ముతో పరారైనట్లు సమాచారం.సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సత్యవేడు మండలంలో కూడా మంగళవారం పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమం ప్రారంభమయ్యాయి.అయితే కాలమ నాయుడుపేట వెటర్నరీ అసిస్టెంట్గా పని చేస్తున్న సాహిదుల్ల కొత్తమారికుప్పంలో పింఛన్ సొమ్ము పంపిణీ చేయాల్సి ఉంది. మంగళవారం ఉదయం 10 దాటినా అక్కడ లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ కాలేదన్న విషయం మండల పరిషత్ అధికారులకు సమాచారం అందింది.వెంటనే మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ రంగంలోకి దిగి ఆరా తీశారు.వెటర్నరీ అసిస్టెంట్ మొబైల్ నెంబర్కు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు తెలిసింది.దీంతో వెటర్నరీ అసిస్టెంట్ సాహిదుల్ల ఆచూకీ తెలియకపోవడంతో సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినట్టు తెలిసింది.సామాజిక భద్రత పింఛను సంబంధించి 63 మంది లబ్ధిదారుల పింఛన్ సొమ్ము 2,60,000 వేల రూపాయలతో పరారైనట్లు సమాచారం.దీనిపై మండల పరిషత్ అధికారులు వెటర్నరీ అసిస్టెంట్ సాహిదుల్లా పింఛన్ సొమ్ము పరారుపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.అయితే మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ దీనిపై ప్రత్యాన్మాయ ఏర్పాట్లు చేసి సిబ్బంది ద్వారా కొత్తమారికుప్పంలో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పింఛన్ సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.

పేదవారికి ఉచిత సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తా: డాక్టర్ జె డి వైష్ణవి.

పీలేరు ఏప్రిల్ 1 మనం న్యూస్: పీలేరు కు చెందిన ధనంజయరాజు కుమార్తె ఎల్కేజీ నుండి 6 క్లాస్ వరకు విక్టరీ స్కూల్లో, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు వీ.ఎస్.ఎన్. సిద్ధార్థ హై స్కూల్ పీలేరులోనూ, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ విజయవాడ లోను, బైపీసీ గ్రూపులో ఫస్ట్ అటెంప్ట్ లోనే ఎం.బి.బి.ఎస్ .మెడిసిన్ సీటు సంపాదించింది. ఎం.ఎస్ . ఆర్థోపెడిక్ సబ్జెక్టులో కుప్పం %జూవం% కళాశాలలో ఎమ్మెస్ పూర్తిచేసి కుప్పంలో జరిగిన డాక్టర్ల అవార్డుల కార్యక్రమంలో మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా ఎంబీబీఎస్ పట్టాను పొందారు. వీరితాతలేట్ జె.బృహస్పతి రాజు. సిద్ధమ్మ మనవరాలుగా గ్రామీణ ప్రాంతం నుండి చదివి ఉన్నత స్థానానికి ఎదగడం జరిగింది గొప్ప డాక్టర్ గా పేదవాళ్లకు ఉచితంగా సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఆరు నెలలు పీలేరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యవృత్తిలో సేవలందించింది. ఎమ్మెస్ ఆర్థోపెడిక్ గా రావడంతో పి.ఇ.ఎస్, కళాశాలలో చేరి విద్యను అభ్యసించడం జరిగింది. ఏదేమైనా ఓ మధ్యతరగతి కుటుంబంలో పెట్టి అంచలంచలుగా ఎదిగి తండ్రికి తగ్గ తనయురాలుగా ఆర్థోపెడిక్ డాక్టర్ గా జెడి. వైష్ణవి రాణించడం పీలేరు వాసి రావడం తల్లిదండ్రులు బంధువులలో ఆనందం వ్యక్తం అవుతుంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా రంగంలో

అత్యుత్తమ పనితీరును కనబరిచిన దక్షిణ మధ్య రైల్వే

మనం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 2: సరుకు రవాణా విభాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణాను సాధించింది. జోన్ ప్రారంభమైనప్పటినుండి ఇదే అత్యుత్తమ%శీ%. జోన్ మునుపెన్నడూ లేని విధంగా రూ 13,825 కోట్ల సరుకు రవాణా ఆదాయంతో అత్యధిక సరుకు రవాణా ఆదాయాన్ని నమోదు చేసుకొంది.దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2024-25లో సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. 2023-24లో నమోదైన మునుపటి అత్యుత్తమ గణాంకాలు అయిన 141.120 మిలియన్ టన్నులను అధిగమించింది. జోన్ మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా సరుకు రవాణాలో 144.140 మిలియన్ టన్నుల సరకు లోడింగ్‌ను సాధించింది. ఇది 2023-24లో నమోదైన మునుపటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే 2% ఎక్కువ. అదేవిధంగా, సరుకు రవాణా ఆదాయం పరంగా, జోన్ రూ.13,825 కోట్లు నమోదు చేసింది. ఇది 2023-24లో నమోదైన మునుపటి ఉత్తమ సరుకు రవాణా ఆదాయం రూ.13,620 కోట్ల కంటే 2% ఎక్కువ.

దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి మరియు అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పని తీరును సాదించకలిగింది జోన్లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలోభాగంగా సరుకు రవాణా వినియోగ దారులను ఆకర్షించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సరుకు రవాణా టెర్మినల్స్‌లో పని వాతావరణం, గూడ్స్ షెడ్‌ల మెరుగుదల మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించబడింది . దీనితోపాటు సరుకు రవాణా వినియోగ దారుల నుండి వారి అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా అభిప్రాయంలను తీసుకోవడం ద్వారా ఈ అద్భుతమైన విజయం సాధ్యమైంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాకు దోహదపడిన రవాణా వస్తువుల వివరాలు: జోన్‌ల సరుకు రవాణా వ్యవస్థలో ప్రధాన వస్తువు అయిన బొగ్గు ఆర్థిక సంవత్సరం 24-25లో 70.147 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 70.510 మిలియన్ టన్నుల లోడింగ్‌ను అందించింది. రెండవ అతిపెద్ద రవాణా వస్తువు అయిన సిమెంట్ (క్లింకర్‌తో పాటు) ఆర్థిక సంవత్సరం 24-25 37.604 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 36.47 మిలియన్ టన్నుల లోడింగ్‌ను అందించింది. ఇతర ప్రధాన వస్తువులు కూడా అత్యుత్తమ లోడింగ్ సాదించడంలో తమ వంతు వృద్ధిని ప్రదర్శించాయి. వీటిలో ఎరువులు (7.343 మిలియన్ టన్నులు

%జం% 7.400 మిలియన్ టన్నులు). ఆహార ధాన్యాలు (6.658 మిలియన్ టన్నులు %జం% 7.390 మిలియన్ టన్నులు) ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు (5.081 మిలియన్ టన్నులు %జం% 4.630 మిలియన్ టన్నులు) ఇనుప ఖనిజం (5.892 మిలియన్ టన్నులు %జం% 3.750 మిలియన్ టన్నులు) కంటైనర్లు (2.547 మిలియన్ టన్నులు %జం% 2.390 మిలియన్ టన్నులు), పెట్రోలియం ఉత్పత్తులు (1.23 మిలియన్ టన్నులు %జం% 1.100 మిలియన్ టన్నులు) మరియుఇతర వస్తువులు (7.638 మిలియన్ టన్నులు %జం% 7.48 మిలియన్ టన్నులు).

ఈ అద్భుతమైన విజయంపై ఆపరేషన్స్ మరియు కమర్షియల్ బృందం చేసిన కృషిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసించారు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అదే వేగాన్ని కొనసాగించాలని వారికి సూచించారు. రికార్డు స్థాయిలో లోడింగ్ మరియు ఆదాయాల ద్వారా దక్షిణ మధ్య రైల్వే తన అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, ఈ కీలకమైన విభాగంలో రాణించడానికి జోన్ యొక్క నిబద్ధతను మరియు వృద్ధిని నడిపించడానికి ఇచ్చిన ప్రత్యేక ప్రాధాన్యతను నొక్కి చెబుతుందని ఆయన అన్నారు.

సంబేపల్లిలో డివైడర్ను ఢీ కొట్టి బోల్తా పడ్డ గ్యాస్ సిలిండర్ల లారీ

సంబేపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం సంబేపల్లిలో మంగళవారం వేకువ జామున గ్యాస్ సిలిండర్లు తరలిస్తున్న లారీ బోల్తా పడింది. సంబేపల్లి వైస్సార్ విగ్రహ సమీపంలో లారీ డ్రైవర్ కునుకు తీయడంతో తెల్లవారు జామున 5గంటల సమయంలో ప్రమాదం జరిగింది. కడప నుండి పీలేరు వైపు వెళ్తున్న గ్యాస్ సిలెండర్ల లారీ డివైడర్ కు గుద్దుకుని బోల్తా పడింది. ఈ సంఘటనలో లారి డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడగా ఇతరులు ఎవ్వరు గాయపడలేదు.

పెన్షనర్ల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇండ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ఏపీ బీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి లీడర్ హేమావతి



చిత్తూర్ బ్యూరో: పెన్షనర్ల పాలిట ఆశాజ్యోతి గా తమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖ్యాతి ఘటించారని ఆయన మానస పుత్రికగా పేరుందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. మంగళవారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేని ప్రతిపక్షం హెూదా లేకపోయినా వైకాపా నాయకులు అర్థరహితమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ను అందిపుచ్చుకున్న చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను కేటాయించమని ప్రసంగించడం జరిగిందని గురజాల జగన్ మోహన్ కోరికను ప్రభుత్వం అంగీకరించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారని కూడా తెలిపారు. 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్ , మహిళ పోలీస్ తేజ వార్డు కార్యదర్శులు కిషోర్,మోహన్, రెడ్డి ప్రసాద్, కిషోర్,షాహినూర్, హారిక , దుర్గ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 1వ తేదీ మంగళవారం మదనపల్లి గ్రామీణ మండలం, మున్సిపల్ పరిధిలో పరిధిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. నీరుగట్టువారిపల్లి వివేకనంద మున్సిపల్ పాఠశాల వద్ద ఉదయం 8 గంటలకే మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వృద్ధాప్య పెన్షన్లను పంపిణీ చేశారు.. అనంతరం కోళ్ల బైలు టు పంచాయతీ పరిధిలోని ఉర్దూ స్కూల్ వద్ద పెన్షన్లను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సచివాలయ సిబ్బందితో పంపిణీ చేశారు.. రెండో వార్డు పరిధిలో తెలుగుదేశం నాయ కులు రఘుపతి నాయుడు ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేశారు, ఒకటో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున్ నాయుడు,, డాన్స్ రెడ్డి, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేశారు. కోళ్లపై 1 పంచాయతీ లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస నాయుడు, రెడ్డి రాయల్ చలపతి లతో కలిసి వృద్ధాప్య పెన్షన్లను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలుపుకుంటూ నాలుగువేల రూపాయలు పెన్షన్లు వికలాంగులకు ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచిన అమౌంట్ ను ఒకటో తేదీ లోపే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టడం చాలా సంతోషమని అన్నారు.. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం లో ఇచ్చిన మాటల నిలుపుకోలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ లుకాని హామీలు ఇచ్చి ప్రజలకు తీవ్రంగా నష్టం చేశారని గుర్తు చేశారు.. సూపర్ సిక్స్ పథకాలలో మూడు ఉచిత సిలిండర్లు, రైతుల భూముల చట్టాలపై ఆంక్షలు తొలగించడం.. పెంచిన పెన్షన్లను ఒకటో తేదీ లోపే అందించడం వంటి కార్యక్రమాలు అందించి మాట నిలుపుకున్న నాయకుడు గా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ఉపాధి కల్పన విజన్ లక్ష్యంగా పాలన

సీఎం చంద్రబాబు కే సాధ్యం: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్1 మనం: ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి ఉపాధి కల్పన విజన్ లక్ష్యంగా ముందుచూపుతో సంక్షేమ పథకాల అమలు పరుస్తూ భాగించే పాలన సాగించే సమర్థవంతమైన సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే సాదిపడుతుందని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలియజేశారు. మంగళవారం మండలంలోని గ్రామ పలు గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించడం జరిగింది కాంపాలెం గ్రామంలో సిమెంట్ రోడ్డు , మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సిమెంట్ రోడ్ పూర్తయిన సిసి పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై వ్యవసాయ రోడోవేటర్లు, నాగేళ్లు, స్ప్రే మిషన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధి పొందిన రైతులకు అందించడం జరిగింది పద్మావతి పురం లోని గ్రామంలో పశువుల నీటి తొట్టి నిర్మాణం కొరకు ఎమ్మెల్యే గడ్డపార వేసి మట్టిని తొలగించి భూమి పూజ, నిర్వహించారు ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు పద్మావతి పురంలో నూతనంగా ఎంపికైన పెన్షన్ లబ్ధి పొందిన మహిళకు పెన్షన్ కార్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగింది స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ చేరుకొని పేద ప్రజలకు వైద్యం పని తీరుపై ఆరా తీసి, ప్రజలను సంప్రదించి వైద్య సేవలపై విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ దేశాలు కూడా చంద్రబాబు నాయుడు పాలను అభినందిస్తూ కొనియాడుతున్నాయని పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అమరావతిని అభివృద్ధి వైపు నడిపిస్తూ పలు పరిశ్రమలను స్థాపిస్తూ అమరావతిని ఒక అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు, సీఐ, పలువురు తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు

రుణాలను పొంది జీవనోపాధిని మెరుగుపరచుకోవాలి

గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ

బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 1 మనం: స్వయం సహాయక మహిళా సంఘాలు రుణాలు పొంది జీవో నా పని మెరుగుపరుచుకోవాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ వెలుగు సంఘాల సమావేశంలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవన కార్యాలయం నందు 2025బి2026 ఆర్థిక సంవత్సరం లో మహిళా సంఘాలు వార్షిక ఋణ, జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయడం పై శిక్షణా కార్యక్రమం ఏపీఎం మునెయ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏపియం మునెయ్య మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన ఒక కుటుంబం ఒక జీవనోపాధి లక్ష్యానికి అనుగుణంగా గ్రామ సంఘం అసిస్టెంట్ లతో పాటు స్వయం సహాయక సంఘాలు లోని 10వ తరగతి ఆ పైన చదువుకొన్న ఆసక్తి గల మహిళలను 5 నుండి 6 సంఘాలకు ఒకరు చొప్పున గుర్తించి వారికి ఈ ప్రణాళిక తయారు చేయడం పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, వీరు శిక్షణ అనంతరం గ్రామ సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించి తదుపరి సంఘం వారీగా సమావేశం ఏర్పాటు చేసి వారి ప్రణాళిక ను ఆన్లైన్ యాప్ నందు నమోదు చేయడం జర్నుతుందన్నారు, ఇందులో ముఖ్యంగా ప్రతి సభ్యురాలు 2025బి2026 సం.లో %జ×ఖీ% , బ్యాంక్ లోన్, స్త్రీ నిధి, ఉన్నతి తో పాటు %రావీజు+ా, ్రావీఖీవీజు, ్రావీమీ%, ఇతర కార్పొరేషన్ ఋణాలు, వ్యక్తిగత ఋణాలు ఏది ఏ నెలలో అవసరం, ఏ కార్యక్రమం చేపట్టబోతారు, ఏ లోన్స్ కి అర్హత ఉంది, ఎంత మొత్తం అవసరం ఉంది అనేది ప్రతి సభ్యురాలు తో చర్చించి ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ సంఘాలు బ్యాంక్ లోన్ లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ రోజు నుండే ఇవ్వడమే కాకుండా వారి జీవనోపదులకు ఏపియం తెలియ జేసిన వివిధ రకాల వ్యక్తిగత ఋణాలు గత ఆర్థిక సంవత్సరంలో కూడా విరివిగా జరిగిందని అంతకు రెండు రెట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, బయట వివిధ రకాల యాప్ లకు మోసపోయి ఎవ్వరూ జీవితాలను పాడు చేసుకోవద్దు, ఏ అవసరమున్న నేరుగా బ్యాంకు ను సంప్రదించండి, అలాగే మీ గ్రామంలో డిపాజిటర్స్ ఎవరైనా ఉంటే మా బ్యాంక్ లో డిపాజిట్ చేస్తే మంచి వడ్డీ రేటు ఇస్తామని తెలియ జేశారు, ఈ శిక్షణా కార్యక్రమం లో సీసీ లు వెంకటరత్నం, వీరజిన్నప్ప, ఫీల్డ్ ఆఫీసర్ శరత్, అకౌంటెంట్ హిమగిరిజ మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సంఘం అసిస్టెంట్ లు, ఎన్యూమరేటర్లు, ఇతర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్యకు సన్మానం.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 01,మనం న్యూస్.శ్రీకాళహస్తి నియోజకవర్గం వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య ను మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. పసల కృష్ణయ్యకి పుష్పమాలలు వేసి పూల అలంకరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణం రెడ్డి, దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్,వైయస్సార్సీపి నాయకుల కొల్లూరు హరినాథ్ నాయుడు, వెంకటేశ్వర్లు, పుట్టం రాజా, మైనంపాటి మస్తాన్. వేలూరు రమేష్,కళ్యాణ్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

పీలేరు ఏప్రిల్ 1 మనం న్యూస్: పీలేరు జూనియర్ కళాశాలలో1975 సం:లో10 వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు.10 చదివి50 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీహియర్ గా(1975-2025) భావించి పూర్వ విద్యార్థులందరూ బుధవారం పీలేరు తిరుపతి రోడ్డులోని హెరిటేజ్ పక్కన ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశంఏర్పాటు చేశామని నిర్వాహకులు విశ్రాంతప్రధానోపాధ్యాయులు డా రామచంద్ర, తెలియజేశారు. ఈ సమావేశానికి మైసూరు, బెంగుళూరు, హైదరాబాద్ తిరుపతి, పుంగనూరు, చిత్తూరు, పీలేరు వివిధ రంగాలలో స్థిరపడిన %ంంఎ% 1975 సంవత్సరం బ్యాచ్ హాజరవుతారని తెలిపారు.

జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

మాంగాటి తిరుమల ను సన్మానించిన జనసేన నాయకులు...

ఎస్ఆర్ పురం ఏప్రిల్ 01 (మనం న్యూస్): ఎస్ఆర్ పురం మండలంలోని నూతన ప్రెస్ క్లబ్ లోని ఏపీయూడబ్ల్యూజే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల ను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రతిస్పందించి వారి సమస్యకు పత్రిక రూపంలో అధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి కృతజ్ఞతలు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ మహేష్ , ఎస్ ఆర్ పురం మండల ఉపాధ్యక్షుడు కంజేరి చందు,, జనసేన నాయకులు సురేష్ నాయుడు దేవా పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం

కుప్పం ఏప్రిల్ 1 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి 20 వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. లిఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం , మున్సిపాలిటీ కమిషనర్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , కౌన్సిలర్ సోమశేఖర్ , పార్టీ అధ్యక్షులు శ్రీధర్ , అప్పు సుబ్బు , హేమేష్ , లోకేష్ , మరియు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రిటైర్డ్ ఏ ఈ మదన్ మోహన్‌ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.



శ్రీ కాళహస్తి, ఏప్రిల్ 01,మనం న్యూస్: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మదన్మోహన్ పదవి విరమణ సందర్భంగా దంపతులు ఇద్దరునీ శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి పులమల వేసి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, బర్రి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపల్లి షెడ్ పై దౌర్జన్ చేసిన వారిపై చర్య చేసుకోండి

ట్రాక్టర్ మడకలు. బెల్లము నాశనం.. పోలీసులకు ఫిర్యాదు

బంగారుపాలెం ఏప్రిల్ 1. మనం న్యూస్.. బంగారు పాల్యం మండలంలోని తిమ్మేజిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో దళితవాడలో మంగళవారం సాయంత్రం సుగుణమ్మను చెందిన షెడ్డులు ధనలక్ష్మి,హంస అనుచరులు మా షెడ్డుపై దౌర్జన్యం చేసి గోడలు పగులగొట్టి బెల్లము, ట్రాక్టర్, షెడ్డు,రేకులు దౌర్జన్యం చేసి షెడ్డు చేసిన గోడలు ధ్వంసం చేశారు. దాదాపు ఆస్తి నష్టం 3లక్షలు విలువ ఉంటుందని తెలిపారు.వీరిపై బంగారుపాళ్యం మండల పోలీసులకు వకీలు ఆధ్వర్యంలో సుగుణమ్మ పిర్యాదు చేసినట్లు తెలిపారు.మాకు న్యాయం చేయాలని పోలీసువారిని కోరారు.

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం

ఐదు మందికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

తిరుమల,ఏప్రిల్ 01,మనం న్యూస్: తిరుమల నుండి తిరుపతికి ప్రయాణిస్తున్న మొదటి ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం సంభవించింది వాహనంలో 22 మంది ప్రయాణిస్తుండగా ఐదు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది వీరిని తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి తిరుమలలో అనధికారికంగా వ్యాపారం చేస్తున్నటువంటి కొంతమందిని టీటీడీ విజిలెన్స్ మరియు పోలీసు అధికారులు గుర్తించి వారందరిని తిరుమల నుండి తిరుపతికి దేవస్థానం కు చెందిన ఒక వాహనంలో పంపిస్తున్న సందర్భంలో మొదటి ఘాట్ రోడ్డు లోని చివరి మలుపు వద్ద వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగిందని టీటీడీ అధికారులకు సమాచారం అందడంతో అధికారులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలియజేశారు.

6న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

7న శ్రీరామపట్టాభిషేకం

తిరుమల, ఏప్రిల్1,మనం న్యూస్:తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 06వ తేదీన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం చేస్తారు. కాగా సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న శ్రీ రామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని, రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారు.

శ్రీ ఆరిమాని గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు

ఎస్ఆర్ పురం ఏప్రిల్ 01 (మనం న్యూస్): ఎస్ఆర్ పురం మండలంలోని శ్రీ ఆరిమాని గంగమ్మ గుడి నందు ఏపీ మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు శ్రీ ఆరిమాని గంగమ్మ గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్,డాక్టర్ పొన్న యుగంధర్ గారు మరెన్నో పదవులు అదిరోజించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన%శీ% ఈ కార్యక్రమంలో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గ,యువత అధ్యక్షులు మహేష్ రాయల్,ఎస్ఆర్ పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు కలిశెట్టి చిరంజీవి, ఉపాధ్యక్షులు కంజేరి చందు, దేవా,చామంతి సురేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

ఇరిగేషన్ ఈఈ గా మదన గోపాల్ సేవలు చిరస్మరణీయం.

ఈఈ పదవి విరమణ సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 01,మనం న్యూస్. ఇరిగేషన్ శాఖలో ఈఈ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన మదన గోపాల్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. మంగళవారం శ్రీ కాళ హస్తి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఈ ఈ మదన గోపాల్ కు శాలువా కప్పి, గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గంలో అరణీయార్, కాళంగి వంటి పెద్ద ప్రాజెక్టులతో పాటు చిన్న చెరువులు అభివృద్ధిలో మదన గోపాల్ కీలక పాత్రను పోషించారన్నారు. మదన గోపాల్ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డీ ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు, జయచంద్ర నాయుడు, మునిచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవి అలంకారంలో వైష్ణవీదేవి



చౌడేపల్లి ఏప్రిల్ ఒకటి మనం న్యూస్: మండలం లోని పుదిపట్లలో స్వయంబు గా వెలసిన వైష్ణవి దేవి ఆలయంలో లలితాదేవి నవరాత్రులలో భాగంగా మూడవరోజు మహాలక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పూజలు చేసి, అలంకరణ చేశారు. ఈ పూజకు మండలం నుండే కాకుండా చుట్టుపక్కల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇక్కడ ఈ స్వయంబుగా వెలసిన అమ్మవారి ఆశీస్సులకోసం అనునిత్యం ప్రజలు వస్తుంటారు. అలాగే ఇక్కడ సంతానం లేని వాళ్ళు అమ్మవారి సేవచేసుకొని మొక్కులు చేసుకొని, వాళ్ళకు సఘుతాన భాగ్యం కలిగిన తర్వాత ఎందరో నిత్య కార్యక్రమాలు చేస్తుంటారు. దక్షిణ భారతదేశం లోగల ఏకైక స్వయంబు వైష్ణవి దేవి ఆలయం కావడం విశేషం.

నేడు సత్యవేడు మండలంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన

సత్యవేడు, ఏప్రిల్ 01,మనం న్యూస్: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం సత్యవేడు మండలంలో పర్యటించి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉదయం 10 గంటలకు సత్యవేడు మండలం దాసుకుప్పం చేరుకొని కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొంటారు.10.30 గంటలకు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే పశువుల త్రాగునీటి తొట్టెలు నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. 11 గంటలకు సత్యవేడు చేరుకుని కోటమిట్ట, పోలీస్ క్వార్టర్స్ ల వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు లను ప్రారంభిస్తారు. అనంతరం 12 గంటలకు సత్యవేడు లో వ్యవసాయ శాఖ నిర్వహించే రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కార్యక్రమాలకు సత్యవేడు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఒంటిమిట్ట/తిరుపతి,ఏప్రిల్1,మనం న్యూస్: ఒంటిమిట్ట ఏకశిలానగరంలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గజవాహనంపై శ్రీ కోదండరామస్వామివారి అభయం

తిరుపతి(టీటీడి),ఏప్రిల్1,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం రాత్రి 7 గంటలకు స్వామివారు గజవాహనంపై భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు అందించారు.సనాతన హైందవ ధర్మంలో గజ వాహనానికి విశిష్ఠ ప్రాధాన్యత ఉంది. రాజసానికి ప్రతీక మదగజం. రణరంగంలో కానీ, రాజ దర్బాలలో కానీ, ఉత్సవాల్లో కానీ గజానిదే అగ్రస్థానం. అటువంటి వాహనసేవలో భక్తులు సదా కోదండరాముని హృదయ పీఠికపై ఉంచుకుంటే స్వామికృపకు పాత్రులు అవుతారని ఈ వాహన సేవ తెలుపుతుంది.ఇదిలా ఉండగా, మధ్యాహ్నం 3 గంటలకుశ్రీ సీత, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీ కోదండ రాముల వారి ఉత్సవ మూర్తులకు వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించారు. వాహన సేవల్లో ఊరేగి అలసిన స్వాములకు ఉపశమనం కల్పించడానికి వసంతోత్సవం నిర్వహిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ పి.చంద్రయ్య కి ఘనంగా సన్మానం..

ఏఎస్ఐ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది

జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

రాయచోటి, మదనపల్లి,ఏప్రిల్ 1: అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన మదనపల్లి 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ, 2084 పి.చంద్రయ్యకి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, పి.చంద్రయ్యకి, శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఏఎస్ఐ చంద్రయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 38 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.1987 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో కానిస్టేబుల్ గా ఎంపికైన చంద్రయ్య చిత్తూరు జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు, వీరికి 30 జీఎస్ఈలు, 3 క్యాష్ రివార్డులు, సేవాపతకం, ఇండియన్ పోలీస్ మెడల్ కు కూడా ఎంపిక కాబడ్డారు, భార్య లక్ష్మీదేవి గృహిణి కాగా, ఒక కుమార్తె, కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీరుగా కొనసాగుతున్నాడు, ప్రస్తుతం మదనపల్లి 2 వ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నేడు ఏఎస్ఐ గా పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి గారు, ఏఓ. బి.క్రిష్ణుడు, ఆర్ఐలు వి.జె.రామక్రిష్ణ, యం.పెద్దయ్య, మదనపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, మోహన్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని వన్యమృగం ఢీకొనడంతో ఉపాధ్యాయుడు మృతి

వి కోట ఏప్రిల్ 1 మనం న్యూస్: వి.కోట మండలం రాఘవపల్లి సమీపంలో విధి నిర్వహణ నిమిత్తం ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయున్ని సమీపంలోని అడవి నుండి వేగంగా వచ్చిన అడవి పంది ఢీకొనడంతో గురుమూర్తి 53 అనే ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.రామకుప్పం మండలం లింగాపురం ఎంపీపీ స్కూల్ నందు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గురుమూర్తి తిరుపతి జిల్లా పాకాల ప్రాంతం నివాసి ఉగాది పండుగ సెలవుల్లో కుటుంబంతో గడిపి మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం తిరుపతి నుండి బయలుదేరి వస్తుండగా వి.కోట మండలం రాఘవపల్లి సమీపంలో అడవి నుండి వచ్చిన వన్యమృగం ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే తీవ్ర గాయాలు పాలై సదరు ఉపాధ్యాయుడు పడిపోయాడు. దీన్ని గమనించిన స్థానికులు క్షతగాత్రుని వద్ద గల సెల్ఫోన్లోని కుటుంబ సభ్యుల నంబర్లకు ఫోన్ చేసి సంఘటన వివరాలు తెలియజేశారు.అనంతరం 108 వాహనానికి సమాచారం అందించి వి.కోట ప్రభుత్వాసుపత్రి నందు చేర్పించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే గురుమూర్తి మృతి చెందినట్లు తెలిపారు.వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందాలు జూదగాలు11 మంది అరెస్ట్.

వారి వద్ద నుండి 20,500 స్వాధీనం

బంగారు పాల్యం ఏప్రిల్ 1 మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామం లో వ్యవసాయ పొలాలు వద్ద కోడిపందాలు ఆడుతున్న వారి 11 మంది అరెస్ట్ చేసి. వారి వద్ద నుండి 20వేల. 500. రూపాయలు ఇందులో 4.వ్యక్తులు పారిపోవడంతో వారి మీద కూడా కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పిఎస్ తెలిపారు

కలికిరి మండలం లో సోషియల్ స్టడీస్ పరీక్ష కు 10 మంది విద్యార్థులు గైర్హాజరు.

ఎంఈవో ఎస్. కరీముల్లా

కలికిరి ఏప్రిల్ 01 మనం న్యూస్ : కలికిరి మండలం లోని మూడు పరీక్షా కేంద్రాలలో జరిగిన 10 వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మంగళవారం నిర్వహించిన సోషియల్ స్టడీస్ పరీక్ష కు 10 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఎంఈవో ఎస్ కరీముల్లా తెలిపారు. కలికిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 196 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 193 మంది పరీక్షల కు హాజరై ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. కలికిరి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 208 మంది పరీక్షలు రాసారని ఇద్దరు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. మహల్ ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 105 మంది పరీక్షలకు హాజరై 5 గురు గైర్హాజరయ్యారని తెలిపారు

బగ్గు మన్న పాత కక్షలు.. కాపు కాసి కత్తులతో దాడి

ఒకరి పరిస్థితి ఆందోళనకరం..

మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్ :అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో పాత కక్షలు భగ్గు మన్నాయి. ఇద్దరి వ్యక్తులపై తన ప్రత్యర్థి కత్తితో దాడి చేశాడు. తీవ్ర కలకలంరేపిన ఘటన వివరాలు.. స్థానిక రామ్ నగరకు చెందిన సురేంద్రబాబు(38), అదే వీధిలో ఉండే స్నేహితుడు శ్రీనివాసులు (38) రాంనగర్ పార్కులో మంగళవారం రాత్రి మాట్లాడుకుంటున్నారు. వీరి ప్రత్యర్థి వేణుగోపాల్ వారు ఉన్నచోటకి వచ్చి వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్కసారిగా ఇద్దరిపై దాడిచేసి పొడిచి, హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గాయపడ్డవారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వారిలో శ్రీనివాసులు పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా డాక్టర్లు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు

యానాదులకు మరణిస్తే స్మశానం స్థలం దారి కల్పించండి.

తాసిల్దార్ కి యానాదులు వినతిపత్రం

బంగారుపాళ్యం ఏప్రిల్ 1. మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని బండ్ల దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టి 60 కుటుంబాలు ఉన్నారు. ఎస్టీ కులస్తులు స్థానిక తాసిల్దార్ కు ఎవరైనా గ్రామంలో మరణిస్తే వారికి స్మశానం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై ఎన్నోసార్లు స్థానిక విఆర్ఓ. గ్రామస్తులకు తెలియజేశాం. స్మశానం లేక యానాది కులస్తులు గతంలో వేస్తున్న స్మశానని కొంతమంది నాయకులు ఆక్రమించి మాపై దౌర్జన్యం చేస్తున్నారు. ఈ విషయంపై రాజకీయ నాయకులకు ఎన్నో సార్లు తెలియజేశాము. ఎన్నికలు వస్తే మాత్రం రాజకీయ నాయకులు ఓట్లు కోసం వస్తున్నారు. మా యానాదులకు స్మశానము మాత్రం ఇదిగో చూపిస్తాం ఇదిగో చూపిస్తాంఅని మాయమాటలు చెప్పి పోతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు %అజూ%. జయప్రకాష్ యానాది కులస్తులు స్మశాన విషయంపై మంగళవారంతెలియజేశాము. ఎందుకు స్పందించిన టిడిపి మండల అధ్యక్షులు%అజూ%. ప్రకాష్ అన్నతాసిల్దార్ కు వినతి పత్రాన్ని ఇవ్వండి యానాదులకు తెలియజేశారు. ప్రభుత్వ భూమి 9. ఎకరాల 88 సెంట్లు ఉన్నాయి. సర్వే నెంబరు 165/2. మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కు పత్రాన్ని యానాది కులస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశు. చంద్రబాబు. భూపతి. బాలాజీ. రాజా.. సుబ్రహ్మణ్యం గుణశేఖరు.వసంత దుర్గమ్మ కాంతమ్మ.%అ%. కాంతమ్మ. ఎర్రక్క ఎర్రబ్బ.చిన్న పాప. పలువురు యానాది కులస్తులు పాల్గొన్నారు

సత్య వర్తనకు,భక్తి భావానికి పత్రీక "రంజాన్ "

చంద్రగిరి ఈద్గా మైదానంలో ఘనంగా రంజాన్ వేడుకలు

చంద్రగిరి: సత్యవర్తనకు,భక్తి భావానికి రంజాన్ పత్రీక అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు.చంద్రగిరి ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పులివర్తి వినీల్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో ప్రార్థనలో పాల్గొన్నారు. "ఈద్-ఉల్-ఫితర్" సందర్భంగా పులివర్తి వినీల్ ముస్లీం సోదరి, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ 30 రోజుల పాటు నియమ నిష్టలతో అల్లాను ప్రార్థించే ముస్లిం సోదరుల రంజాన్ దీక్ష గొప్పదన్నారు.మన ఎమ్మెల్యే పులివర్తి నాని పై దాడి జరిగినప్పటికీ,ప్రజల ఆశీర్వాదంతో ఆయన ప్రాణాలతో బయట పడ్డారని వినీల్ అన్నారు.ముస్లిం సోదరులు అందించే ఆశీర్వాదం తమ కుటుంబానికి ఎంతో విలువైనదని చెప్పారు. అందరి ఆశీర్వాద బలంతో ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవగలిగారని తెలిపారు తామ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, మత,రాజకీయ భేదాలను విడిచిపెట్టి ప్రజాసేవ చేయడమే తమ లక్ష్యంగా చెప్పారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమతో నేరుగా సంప్రదించాలన్నారు.ముస్లిం సోదరులను గుండెల కు హత్తుకొని ఈద్ ముబారక్ చెబుతూ "రంజాన్ శుభాకాంక్షలు" తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ గౌస్ బాషా, ఆర్ మునిరత్నం రాయల్, సక్కూరి ధనుంజయ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు.

తిరుపతి రైల్వే స్టేషన్ త్వరలోనే

ప్రయాణికుల సేవలోకి: డైరెక్టర్ సత్యనారాయణ

తిరుపతి మనం న్యూస్ ఏప్రిల్ 2 : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత, అత్యాధునిక సౌకర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరియు మారుతున్న కాలానికి అనుగుణంగా రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రైల్వే శాఖ విశేష కృషి చేస్తోంది. ఈ సందర్భంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ, త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రయాణికుల సేవలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని పేర్కొన్నారు. సత్యనారాయణగారు మాట్లాడుతూ, తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ మరియు సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు వ్యయం మొదటి దశ 300 కోట్ల రూపాయలు అని తెలిపారు. మొదటి దశలో 3 అంతస్తులు, రెండవ దశలో మొత్తం 10 అంతస్తులు నిర్మాణం చేపడతారని వివరించారు. ఈ ప్రాజెక్టులో ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ, 20 లిఫ్టులు మరియు 22 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.తిరుపతి రైల్వే స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే స్టేషన్లలో ఒకటిగా అవతరించబోతోందని కుప్పాల సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సౌకర్యాలతో, విశాలమైన వసతులతో రైల్వే స్టేషన్ కొత్త హంగులను సంతరించుకోనుంది. ప్రత్యేకంగా వేసవి కాలంలో ప్రయాణికులు ఇబ్బంది పడకుండా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకున్నామని స్టేషన్ డైరెక్టర్ చెప్పారు. అలాగే రైల్వే స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు కూడ గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు.తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను నార్త్ ఇండియా వీరేంద్ర కన్స్ట్రక్షన్స్ కంపెనీ చేపట్టింది. సంస్థ ప్రత్యేక నిపుణులు, ఇంజనీర్లు రాత్రింబవళ్లు కృషి చేస్తూ పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల రైల్వే ఎక్స్టెన్షన్ ప్లాట్‌ఫామ్ పనులు పూర్తిచేసి ప్రయాణికుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చామని వివరించారు. రాబోయే రోజులలో మరిన్ని ఆధునిక పరికరాలు మరియు సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. కుప్పాల సత్యనారాయణ విలేకరుల సమావేశం అనంతరం నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. సిబ్బందికి వేగంగా, నాణ్యతతో పనులు చేయాలని సూచిస్తూ, వారి కృషిని అభినందించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తయిన తరువాత, ఈ స్టేషన్ విశ్వ విఖ్యాతిగాంచే రీతిలో భక్తులకు, ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేలా రూపుదిద్దుకోనుంది. అధునాతన సౌకర్యాలు, శుభ్రమైన పరిసరాలు, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ఈ రైల్వే స్టేషన్‌ను దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రాజెక్టు కొనసాగుతోందని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ చిన్న రెడ్డప్ప, ఆర్‌పీఎఫ్, జి ఆర్‌పీఎఫ్, కన్స్ట్రక్షన్ సూపర్వైజర్లు, ఇంజనీర్లు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై చర్యలు కోసం సిపిఐ నాయకులవినతి.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 01,మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విచ్చలవిడిగా ప్రతి పల్లె లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి సిపిఐ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లైసెన్సు ఉన్నటువంటి బ్రాందీ షాపుల నుండి విచ్చలవిడిగా ప్రతి పల్లెకు మద్యం యదేచ్ఛగా విక్రయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులు నిర్వహిస్తే లైసెన్స్ లు రద్దు చేస్తామని, బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలను కూడా పెడచెవిన పెట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అధికారంలో ఉన్న కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో పచ్చని పల్లెటూర్లలో చిచ్చులు రేపుతో పేద మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నటువంటి బ్రాందీ షాపుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వారి లైసెన్సులను రద్దు చేయాలని, బెల్ట్ షాపుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సమస్యపై ఎక్సైజ్ జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులు లేకుండా కల్తీ మద్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మించల శివకుమార్, శ్రీనివాసులు, ప్రజానాట్య మండల నాయకులు చారుశీల, గురవయ్య ఏఐటీయూసీ నాయకులు మురళి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ వి ఓరియంటల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ విద్యార్థులకు

ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సదస్సు



తిరుపతి,ఏప్రిల్1,మనం న్యూస్:తిరుపతి ఎస్ వి ఓరియంటల్ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధన లు మరియు హెల్మెట్ అవగాహన సదస్సు నిర్వహించిన ట్రాఫిక్ సీఐ సంజయ్ కుమార్. బుధవారం కాలేజ్ ప్రిన్సిపల్ లెక్చరర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ గురించి వివరిస్తూప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు చెప్పారు.వాహనాలను డ్రైవింగ్ చేస్తున్న సమయంలో హెల్మెట్ తప్పని సరిగా దరించాలన్నారు.హెల్మెట్ ధరించడం వల్లన ఎదైన యాక్సిడెంట్ జరిగినప్పుడు మన ప్రాణాలకు రక్షణ కవచంగా ఉంటుందని విద్యార్థులకు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు పాటు వాహనం నడిపితే...రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించ కూడా అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతాయన్నారు.యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లన ఎదైన యాక్సిడెంట్ జరిగితే.. ఆ కుటుంబ సభ్యులు పడేబాద వర్ణన తీతం అన్నారు.మనం కుటుంబ సభ్యులకు భాదకల్గించ కుండా ఉండాలంటే మద్యం సేవించ కుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.వాహనం నడిపే ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని.... లైసెన్సు లేనివారి పై చర్యలు తప్పవు.సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరాలు పై విద్యార్థులగా మీరు కూడా ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందాన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ వి ఓరియంటల్ కాలేజీ సిబ్బంది డాక్టర్ ఈడి హేమంత్ కుమార్, కె. భూపతి నాయుడు, ఆర్.సంజాయ్ రెడ్డి, ఏ. అన్నపూర్ణ, డాక్టర్ ఓ.వి. బాస్కర్, శర్మ పాల్గొన్నారు.

దాహం తీర్చడానికి జిల్లా అంతట పశువుల నీటి తొట్టెలు ఏర్పాటు

వేసవి కాలం దృష్ట్యా మూగజీవాలకు త్రాగునీటి ఇబ్బందులు

పశువులు నీటి తొట్టె నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్,ఏప్రిల్ 1,మనం న్యూస్: వేసవి కాలం దృష్ట్యా మూగజీవాలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా దాహం తీర్చడానికి జిల్లా అంతట ప్రత్యేక పశువుల నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం ఉదయం నారాయణవనం మండలం నందు జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ ద్వామా పి డి శ్రీనివాస ప్రసాద్ తో కలిసి పశువులు నీటి తొట్టె నిర్మాణాల భూమి పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పథకం నిధులతో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రత్యేక నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1612 నీటి తొట్టెల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, వాటి నిర్మాణాల కోసం ఒక్కొక్క నీటి తొట్టె కు రూ. 33200 ఖర్చు అవుతుందని తెలిపారు. రెండు వారాలలో అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలను ఏర్పాటు చేసేలా పనులు పూర్తి చేయాలని డ్రామా పిడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేఖర్, తాసిల్దార్ జయరాములు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువుల త్రాగునీటి తొట్టీల నిర్మాణానికి భూమి పూజ

శాంతిపురం మండలం ఏప్రిల్ 1 మనం న్యూస్ : మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, బడుగుమాకులపల్లి వారపు సంతలో మరియు అబకల దొడ్డి గ్రామపంచాయతీ జంగాలపల్లి గ్రామంలో పశువులకు త్రాగునీటి సౌకర్యం కొరకు త్రాగునీటి తొట్టీలను ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించడానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు ఎన్నో ఉపయోగకరమైన పథకాలు ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు హరినాథ్,కవిత,టి ఏ లు ధర్మలింగం, దేవేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్లు రూప,పావలరాణి, వెంకటపతి,సి.సుబ్రహ్మణ్యం,సొన్నేగానిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మంజునాథరెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ నాగరాజు,బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రమేష్,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ.

సత్యవేడు,ఏప్రిల్ 01,మనం న్యూస్. సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్షలు గాను పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి చెప్పారు.మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025 పాలిసెట్టు ప్రవేశ పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రవేశ పరీక్షలు రాయడానికి పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఈనెల 15వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.ఇందుకోసం పాలిటెక్నికల్ కళాశాలలో హెల్ప్ లైన్ డస్క్ ఏర్పాటు చేశామన్నారు.

ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు వంద రూపాయలు,బీసీ విద్యార్థులు 400 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ప్రవేశ పరీక్షలు 2025 ఏప్రిల్ 30వ తేదీన జరుగుతుందన్నారు.సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల కూడా పరీక్షా కేంద్రంగా ఉంటుందన్నారు. దీనికోసం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు 2025 ఏప్రిల్ మూడవ తేదీ నుంచి 28వ తేదీ వరకు పాలిటెక్నికల్ కళాశాలలో ఉచిత శిక్షణ ఉంటుందన్నారు.ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.వివరాల కోసం పాలిటెక్నికల్ కళాశాల అధ్యాపకులు లోకేష్, ఆనందరావు మొబైల్ నెంబర్లు 9492978378,8985775216 ను సంప్రదించాలన్నారు.

7 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేసవి తరగతులు

చౌడేపల్లి ఏప్రిల్ ఒకటి మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 7నుంచి వేసవి తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు ఇంటర్ సెకండియర్ పది పరీక్షలు రాసినవారికి క్లాసులు పెట్టుకొంటున్నట్లు వివరించారు ప్రభుత్వం వారందరికీ ఉచిత పుస్తకాలు అందిస్తారు అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వాల్మీకిపురంలో 10వ తరగతి బాలికపై లైంగిక దాడి

మదనపల్లి, ఏప్రిల్ 1,మనం న్యూస్: పదో తరగతి బాలికపై జేసిబి డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన వాల్మీకిపురంలో మంగళవారం ఉదయం వెలుగు చూసింది. పట్టణంలో ఉండే ఓ మైనర్ బాలిక స్థానికంగా ఉన్న ఓ స్కూల్లో పదవ తరగతి చదువు తోంది. ఈ క్రమంలో పక్క వీధిలో కాపురం ఉంటు న్న జేసీబి డ్రైవర్ బాలికను లోబర్చుకుని లైంగిక దాడి చేశాడు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో బాలిక తల్లి దండ్రులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఐ, ఎస్ఐ లు చంద్రశేఖర్ రాత్రి జేసిబి డ్రైవర్ పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది